క్లుప్తంగా

పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు

- జాయింట్ కలెక్టర్ బాలాజి


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జేసీ బాలాజి

గూడూరు: ఎమ్మెల్సీ ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జేసీ బాలాజి పేర్కొన్నారు. పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రుల కోసం 22, ఉపాధ్యాయులకు 8 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా డివిజన్‌లో కోట, వెంకటగిరి రెండు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలున్నాయని, అక్కడ అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అదేవిధంగా ఆదివారం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నుంచి, ఎన్నికల సామగ్రిని సిబ్బందికి అందజేసి, ఐదు రూట్లలో పోలింగ్ కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆయన వెంట తహసీల్దార్ లీలారాణి ఉన్నారు.

మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు


మాట్లాడుతున్న ఎస్‌ఈబీ సీఐ విజయ్‌కుమార్

గూడూరు: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మద్యం దుకాణాలను, ఎమ్మెల్సీ ఎన్నికలయ్యేదాకా మూసేయాలని, ఎవరైనా మద్యం అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఈబీ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక రెండవ పట్టణంలోని జానకిరాంపేట ప్రాంతంలోని ఎస్‌ఈబీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో 11వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటల నుంచి, 13వ తేదీ సోమవారం సాయంత్రం వరకూ మద్యం దుకాణాలకు మూసివేయాలని తెలిపారు. ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయించినా, సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

పక్కాగా ఎన్నికల ఏర్పాట్లు

చిల్లకూరు: ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పక్కాగా నిర్వహిస్తున్నట్లు చిల్లకూరు తహసీల్దార్ స్వర్ణ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆమె శనివారం తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఐ గోపాల్, ఆర్‌ఐ రమ్యస్వాతి, మండల పరిషత్ ఏఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి


మాట్లాడుతున్న తహసీల్దార్

వెంకటగిరి: ఈనెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ పద్మావతి పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 5 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, ఎంపీడీఓ కరిముల్లా పాల్గొన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): ఈనెల 13న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించి బాలాయపల్లి మండలంలో ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ బాలాయపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రంలో రెండు బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ సమయంలో ఓటర్లకు హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేయనున్నామని దీని ఓటర్ల సందేహాలను నివృత్తి చేయనున్నట్లు చెప్పారు.

గంజాయి పట్టివేత

తడ: బీవీపాళెం చెక్‌పోస్టు వద్ద ఎస్‌ఈబీ అధికారులు శనివారం సుమారు మూడు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, తమిళనాడుకు చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్‌ఈబీ అధికారుల కథనం.. చెక్‌పోస్టులో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా చెన్నైకి వెళుతున్న బస్సులో అనుమానాస్పదంగా ఉన్న ఓ బ్యాగును పరిశీలించగా అందులో నాలుగు గంజాయి పార్సిళ్లు ఉన్నాయి. ఈ బ్యాగుకు సంబంధించిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుని వద్ద తూర్పుగోదావరి జిల్లా, తణుకు నుంచి గూడూరు వరకు రైలులో ప్రయాణించినట్టు టిక్కెట్టు ఉండడంతో ఆదిశగా విచారణ చేస్తున్నారు. చెన్నైలోని ప్రైవేటు కళాశాలల్లో విద్యార్థులకు విక్రయిస్తున్నట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. ఎస్‌ఈబీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో విచారణ సాగుతోంది.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకుందాం

- ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి

గూడూరు: వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని గూడూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి శనివారం సాయంత్రం ముమ్మర ప్రచారం చేపట్టారు. అయన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను చూసి, పట్టభద్రుల అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డికి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలకు మొదటి ప్రాధాన్యతా ఓటును వేసి గెలిపించాలంటూ కోరారు. నేతలు వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, హరికృష్ణ, దాసరి వెంకటేశ్వర్లు, యశ్వంత్, వాసింఖాన్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలను గెలిపించుకుందామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర చైర్‌పర్సన్ పానకా దేవసేనమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని సమాజ్‌కట్ట, తిమ్మశెట్టి గుంట, పీఎస్‌ఆర్ పార్కు, నలజారమ్మ వీధి ప్రాంతాల్లో ఆమె పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముమ్మర ప్రచారం చేశారు. ఆమె ఓటర్లకు కరపత్రాలను అందజేసి మొదటి ప్రాధాన్యత ఓట్లేయాలంటూ అభ్యర్థించారు. మాజీ కౌన్సిలర్‌లు సురేష్‌రెడ్డి, రమీజా, నేతలు బత్తిని విజయ్‌కుమార్, కోదండరామయ్య, సాయి, ముని, అజీజ్‌ఖాన్, చిన్నా పాల్గొన్నారు.

సైదాపురం: పేర్నాటిని, చంద్రశేఖర్‌రెడ్డిని ఆశీర్వదించాలని మండల జేఎస్‌సీ కన్వీనర్ మన్నారపు రవికుమార్ ఓటర్లను అభ్యర్థించారు. సైదాపురంలో శనివారం పలు ప్రాంతాల్లో పర్యటించారు. అన్నంరాజుపల్లి, చీకవోలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దాసరిరాజు శంకర్‌రాజు, కొమ్మిపాడులో నారాయణరెడ్డి, పోతేగుంటలో శివారెడ్డి, చాగణంలో సుబ్బారెడ్డి, చంద్రారెడ్డి ప్రచారం చేశారు.


గూడూరు: ప్రచారం చేస్తున్న ఎమ్మెల్సీ కల్యాణ్ చక్రవర్తి

గ్రామాల్లో ప్రచారం..

దొరవారిసత్రం: మండలంలోని పూలతోట, చందనముడి, మినమనముడి గ్రామాల్లో ఆయా ప్రాంతాల్లోని వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయం కన్వీనర్లు శనివారం ప్రచారం నిర్వహించి పట్టభద్రులను కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

చిల్లకూరు: పారిచెర్లవారిపాళెం, బల్లవోలు, తిక్కవరం, ఉడతావారిపాళెం పంచాయతీలలో ఓటర్లను కలిసి పేర్నాటి, పర్వతరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. జెడ్పీటీసీ మన్నెం శీనయ్య, నేతలు మారంరెడ్డి అమరనాథ్‌రెడ్డి, దువ్వూరు కిరణ్‌కుమార్‌రెడ్డి, వెదనపర్తి మనోజ్‌కుమార్‌రెడ్డి, ఓడూరు సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: పేర్నాటి, పర్వతరెడ్డిలను గెలిపించాలని రాపూరు మండల వైఎస్సార్‌సీపీ నేతలు మండలంలో ప్రచారం నిర్వహించారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రసన్న, పెంచలకోన దేవస్థాన చైర్మన్ చెన్ను తిరుపాల్‌రెడ్డి, నేతలు వెంకటరమణారెడ్డి, చెన్ను భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పెంచలరెడ్డి, రామచంద్రయ్య, మధురెడ్డి, కృష్ణారెడ్డి, రమణారెడ్డి, సయీద్, వినయ్, నాగభూషణంరెడ్డి, మోహన్, ప్రసాద్, సంజీవరెడ్డి, ప్రకాష్, పెంచలరెడ్డి, శ్రీహరిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

బాలాయపల్లిలో..

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): బాలాయపల్లి, కడగుంట, నిండలి, వాక్యాం గ్రామాల్లో శనివారం వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం నిర్వహించి ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, జయంపు పీఏసీఎస్ అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వాన పార్వతి, కరణం రమేష్‌నాయుడు, గంగాదేవి సురేష్, అల్లంశేఖర్ పాల్గొన్నారు. అదేవిధంగా పాకపూడి, కాట్రగుంట, కాలగంధ, నిడిగల్లు పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ నేతలు పేర్నాటి, పర్వతరెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. వెంకటగిరి ఏఎంసీ చైర్మన్ సింగంశెట్టి భాస్కర్‌రావు, వైస్ ఎంపీపీ బట్టేపాటి మురళీమోహన్‌రెడ్డి, పాకపూడి సర్పంచ్ గోపీకృష్ణారెడ్డి, కోటంబేడు ఎంపీటీసీ వి. సురేంద్రరెడ్డి, రామయ్య, చంద్రబాబు, మహేష్ పాల్గొన్నారు.

ఓజిలిలో...

ఓజిలి: ఓజిలిలో ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని పార్టీ నేతలు ప్రచారం నిర్వహించారు. ఉపసర్పంచ్ ముమ్మడి సుబ్బారావుయాదవ్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

వెంకటగిరి: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డుల్లో ఆయా వార్డు కౌన్సిలర్లు తమ వార్డు పరిధిలో ప్రచారం నిర్వహించారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల కోసం ప్రచారం

కలువాయి: పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని గెలిపించాలని జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్ రెడ్డి శనివారం ప్రచారం నిర్వహించారు. పలు గ్రామాల్లో పర్యటించి ఉపాధ్యాయులను, పట్టభద్రులను ఓట్లు అభ్యర్థించారు. వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు చల్లా రఘురామిరెడ్డి కుమ్మరపల్లిలో ఉపాధ్యాయులను, పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు.


గూడూరులో దేవసేనమ్మ


సైదాపురంలో..


చింతలాత్మకూరులో జెడ్పీటీసీ ప్రచారం


చిల్లకూరు బల్లవోలులో..


రాపూరులో..


కడగుంట గ్రామంలో..


కాట్రగుంట పంచాయతీలో..


ఓజిలిలో..


వెంకటగిరిలో..

వైఎస్సార్‌సీపీలో చేరితే సముచిత స్థానం

- తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి

వెంకటగిరి: వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీలో చేరే ఇతర పార్టీ శ్రేణులకు సైతం సముచిత స్థానం కల్పిస్తామని తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి తెలిపారు. స్థానిక ఆయన నివాసంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. అయన మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నియోజకవర్గంలో, మున్సిపాలిటీ పరిధిలో జరిగిన వైఎస్సార్‌సీపీ శ్రేణుల ఆత్మీయసదస్సులు విజయవంతం కావడం, పార్టీ శ్రేణుల్లో కనిపించిన ఉత్సాహం తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా వెంకటగిరి నియోజకవర్గంలో అవినీతిరహిత, పారదర్శక పాలన అందిస్తామని తెలిపారు. పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నారని తెలిపారు. పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుతోనే ఆయా వర్గాల్లో సమస్యలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోగలమన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించలేకపోయామని తెలియజేశారు. త్వరలో నియోజకవర్గంలో నిర్వహించే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు వైఎస్సార్‌సీపీ హయాంలో సోమశిల కట్టలేదని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. సోమశిల- స్వర్ణముఖి లింక్ కెనాల్ అటవీ అనుమతులు కారణంగా జాప్యం జరుగుతోందని తెలియజేశారు. పోలంవరం నిర్మాణంలో టీడీపీ హయాంలో డయాఫ్రంవాల్ నిర్మాణంలో పరపాట్లు కారణంగా జాప్యం జరిగిందని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పోలవరం నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా ప్రచారవిభాగం అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, పట్టణ, రూరల్ జేఎస్‌సీ కన్వీనర్‌లు పులిప్రసాద్‌రెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి

పోలింగ్ కేంద్రాల పరిశీలన


ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

గూడూరు: పట్టణంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఆర్డీఓ కిరణ్‌కుమార్‌తో కలిసి శనివారం సాయంత్రం పరిశీలించారు. స్ట్రాంగ్ రూంతోపాటు, ఎన్నికల సామగ్రి, ఓటర్లు, ఓట్లేసేందుకు వచ్చే, మార్గం, వేశాక తిరిగి వెళ్లే దారి ఇతరత్రా విషయాలను ఆయన ఆర్డీఓను అడిగి తెలుసుకున్నారు. వారివెంట తహసీల్దార్ లీలారాణి, అర్బన్ సీఐ హజరత్‌బాబున్నారు.

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బాలాయపల్లిలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను తిరుపతి సీసీఎస్ డీఎస్పీ సుధాకర్ శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న దృష్ట్యా పోలింగ్ కేంద్రం నుంచి 200 మీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ శ్రీనివాసులు, సీఐ రామకృష్ణ, ఎస్‌ఐ వీరనారాయణ పాల్గొన్నారు.

పెళ్లకూరు: ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి శనివారం పెళ్లకూరులోని పోలింగ్ కేంద్రాలను నాయుడుపేట సీఐ సోమయ్య మండల స్థాయి అధికారులతో కలిసి పరిశీలించారు. ఎంపీడీఓ సురేష్‌బాబు, ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంఈఓ సుబ్రమణ్యం, ఏఎస్‌ఐలు శ్రీనివాసులు, సుబ్రమణ్యం, పాల్గొన్నారు.


బాలాయపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

సైదాపురం: ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను శనివారం తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు పరిశీలించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో మూడు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. వారి వెంట వీఆర్వోలు రమాదేవి, చెంచురెడ్డి, హాజరత్తయ్య పాల్గొన్నారు.

కోట: ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కోట బాలుర ఉన్నత పాఠశాలలో నాలుగు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద వసతులను శనివారం జోనల్ ఆఫీసర్ నందకుమార్ పరిశీలించారు. కట్టుదిట్టంగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ భవాని పాల్గొన్నారు.

సమష్టిగా ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుందాం

గూడూరు: సమష్టి కృషితో అందరూ సైనికుల్లా పనిచేసి, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులు పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలను గెలిపించుకుందామని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పిలుపునిచ్చారు. మంగళపూరులో పార్టీ నాయకులు ఎద్దల నరేంద్రరెడ్డి నివాసంలో మేరిగను ఘనంగా సత్కరించారు. శనివారం మండల పార్టీ అధ్యక్షుడు మల్లు విజయ్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ గురవయ్యలతో కలిసి ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నరేంద్రరెడ్డిని మేరిగ మురళీధర్ ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ నాయకులతో చర్చించారు. కార్యక్రమంలో చిల్లకూరు జెడ్పీటీసీ శీనయ్య, నేతలు రాజేశ్వర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పెద్దసంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


మేరిగను సత్కరిస్తున్న నరేంద్రరెడ్డి

ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి మృతి


శ్రీనివాసులు (ఫైల్)

గూడూరు: అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన పారిశుధ్య కార్మికుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. అర్బన్ సీఐ హజరత్ బాబా వివరాల మేరకు.. మున్సిపాలిటీలో డి. శ్రీనివాసులు (27) గత నాలుగేళ్లుగా కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికుడుగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో గతంలో శ్రీనివాసులు వ్యసనాలకు బానిసై అప్పులు చేశాడు. ఈ మేరకు అప్పుల ఒత్తిళ్లు తట్టుకోలేకపోవడంతో అతని అత్త వాళ్లు అప్పులు తీర్చారు. అలాగే మళ్లీ తిరిగి అప్పులు చేయగా, మళ్లీ తీవ్ర ఒత్తిడికి గురయ్యాడు. ఈ మేరకు ఈనెల 7న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అతన్ని చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు.

పెంచలకోన ఆలయంలో శాంతి హోమం



రాపూరు: పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి శనివారం చందనాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం స్వాతి నక్షత్రం కావడంతో ఈ నక్షత్రం శ్రీవారి జన్మనక్షత్రం అవడంతో స్వామివారి మూలమూర్తికి ఉదయం అభిషేకం, చందన అలంకరణ, 9 గంటలకు శ్రీవారి నిత్యకల్యాణ మండపంలో శాంతిహోమం, 11 గంటలకు కల్యాణం నిర్వహించారు. సాయంత్రం మాడ వీధుల్లో బంగారు గరుడ వాహనంపై స్వామివారు విహరిస్తూ భక్తులను కటాక్షించారు.

కనులపండువగా చక్రస్నానం

గూడూరు: అలఘునాథస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణంలోని పుష్కరిణిలో సంప్రదాయబద్ధంగా కనులపండువగా చక్రస్నానం నిర్వహించారు. ముందుగా స్వామి, అమ్మవార్లకు విశేషాలంకరణ చేశారు. సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవం, మాడ వీధి ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం పలు రకాల సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం, శ్రీచక్రానికి పూజా కార్యక్రమాలను వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం పుష్కరిణిలో నిర్వహించిన చక్రస్నానం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్నానాలాచరించారు.


చక్రస్నానంలో భక్తులు

జగనన్న స్వచ్ఛసంకల్పంతో మెరుగైన పారిశుధ్య సేవలు


పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న నక్కా భానుప్రియ

వెంకటగిరి: మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ తెలిపారు. శనివారం జగనన్న స్వచ్ఛసంకల్పంలో భాగంగా తెల్లవారుజాము నుంచే నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ తడి, పొడి చెత్త సేకరణకు ఇప్పటికే మున్సిపాలిటీ పరిధిలోని నివాసాలకు డస్ట్‌బిన్‌లు పంపిణీ చేశామని తెలిపారు. స్థానికులు చెత్తను రోడ్లపై పడేయకుండా మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది శనివారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఆవరణను శుభ్రం చేశారు. మున్సిపల్ కమిషనర్ బి.వెంకటరామయ్య, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ సీహెచ్ ఉమామహేశ్వరి, మున్సిపల్ విప్ పూజారిలక్ష్మి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం


మాట్లాడుతున్న హెచ్‌ఎం అన్నామణి

నాయుడుపేటటౌన్: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా చేసుకుని ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేక బోధనలు చేస్తున్నట్లు హెచ్‌ఎం అన్నామణి సూచించారు. పట్టణంలోని ఎల్‌ఏ సాగరం ఉన్నత పాఠశాలలో శనివారం 10 తరగతి విద్యార్థుల తల్లిదండ్రులను సమావేశ పరిచి వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పలు సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో 10 తరగతి విద్యార్థులకు రాత్రి వేళల్లో కూడా ప్రత్యేక తరగతులను తీసుకుంటామని అందువల్ల తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలల వద్దకు వచ్చి తీసుకెళ్లాలన్నారు. సమావేశంలో ఉపాధ్యాయులందిరిని సమావేశపరిచి విద్యార్థుల తల్లిదండ్రులకు పరిచయం చేశారు.

దరఖాస్తు చేసుకోండి

దొరవారిసత్రం: దొరవారిసత్రం గ్రామ పరిధిలోని బీసీ గురుకుల పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికిగాను 5వ తరగతిలో బాలుర ప్రవేశానికి వచ్చే నెల 4వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎం.తిరుపతయ్య తెలిపారు. వివరాల కోసం 9866669644,7989564344 నంబర్లను సంప్రదించాలని కోరారు.

మద్యం దుకాణాలకు సీలు

నాయుడుపేటటౌన్: నాయుడుపేట సర్కిల్ పరిధిలోని అన్ని మద్యం దుకాణాలకు ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో శనివారం సాయంత్రం నుంచి సీలు వేసినట్లు ఎస్‌ఈబీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ వెల్లడించారు. మళ్లీ 13 తేదీ సాయంత్రం దుకాణాలకు సీలు తీస్తామని చెప్పారు. ఎక్కడైన అక్రమంగా మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.